

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 147 ఎడిటర్ : జి.రాజేష్ శనివారం 21 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00

## రాయలసీమ అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు

### -మాజీ మంత్రి సాకే శైలజానాథ్



2లో

## టాలీవుడ్‌లో విషాదం..

### దిగ్గజ నటి షావుకారు జానకి కన్నుమూత



2లో

# నేడు కేరళకు పవన్ కళ్యాణ్

## ఆయుర్వేద థెరఫీ చేయించుకోన్న డిప్యూటీ సిఎం

అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. శనివారం కేరళకు వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడి భుజానికి రొటేటర్ కఫ్ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన.. వైద్యుల సూచన మేరకు తదుపరి చికిత్సలో భాగంగా కేరళలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. షస్త్రచికిత్స అనంతరం వైద్యులు పవన్ కల్యాణ్‌కు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కొంతకాలం బహిరంగ కార్యక్రమాలకు, అధికారిక విధులకు దూరంగా ఉండాలని కూడా వైద్యులు సూచించినట్లు జనసేన కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పాలనా బాధ్యతల నేపథ్యంలో ఆయన వారం రోజుల్లోనే క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు.

ఆ తర్వాత ముందుగా ఖరారైన ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వరుసగా శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహి ంచారు. ఈ క్రమంలో శస్త్రచికిత్స చేసిన కుడి భుజం ప్రాంతంలో వాపు పెరగడంతో పాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం వైద్యుల సలహా మేరకు భుజం పూర్తిస్థాయిలో కోలుకు నేలా చికిత్స తీసుకోవాలని పవన్ కల్యాణ్





నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే కేరళలోని ఆయుర్వేద వైద్యాలయంలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు.

వైద్యుల సూచనల మేరకు చికిత్స, విశ్రాంతికి ప్రాధాన్యత ఇస్తూనే తన పాలనా బాధ్యతలను కొనసాగించేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నట్లు జనసేన కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్

### రిటర్న్ టిక్కెట్ బుకింగ్‌పై పదిశాతం రాయితీ





హైదరాబాద్, **ఐఎన్‌బిటైమ్స్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ముందస్తు రిజర్వేషన్‌ను ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను అందుబాటు లోకి తెచ్చింది. ప్రయాణికులు తమ రాకపోకల టికెట్లను ఒకేసారి బుక్ చేసుకోవడం ద్వారా తిరుగు ప్రయాణం టికెట్‌పై 10 శాతం తగ్గింపును పొందవచ్చు. దూరప్రాంతాలకు ప్రయాణించే వారికి, అలాగే వారాంతాల్లో కుటుంబంతో కలిసే వెళ్లేవారికి ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనకరంగా మారింది.

# సర్ లో ఈ నాలుగైదు రోజులే కీలకం

- ఓటర్ల జాబితా సవరణలపై అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చూసుకోవాలి
- అభ్యంతరాలకు రసీదులు తీసుకుని రికార్డుగా భద్రపరచాలి
- సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి, **ఐఎన్‌బిటైమ్స్**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. సర్‌లో రెండో విడత కార్యక్రమం దాదాపు పూర్తవుతున్నందున మ్యాపింగ్, నాన్-మ్యాపింగ్, గైర్హాజరు, చిరునామా మార్పులు, డూప్లికేట్, మరణించిన ఓటర్లకు సంబంధించిన సమాచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. ప్రాంతీయ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ సమన్వయకర్తలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్లమెంట్ పరిశీలకులు, రాష్ట్ర స్థాయి సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న నేతలు, అసెంబ్లీ పరిశీలకులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యంతరాలు, క్లెయిమ్స్ దాఖలు చేసేందుకు నెలాఖరు వరకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున పార్టీ యంత్రాంగం వేగంగా పనిచేయాలని స్పష్టం చేశారు. గత నాలుగైదు నెలలుగా బూత్ స్థాయిలో బీఎల్‌ఏలు చురుకుగా పనిచేయడం వల్ల అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చర్యలు తీసుకోవడంలో మంచి పురోగతి సాధించామని చెప్పారు. ఓటర్ల సంఖ్య 4.16 కోట్ల నుంచి 3.71 కోట్లకు తగ్గిన నేపథ్యంలో తొలగింపులకు సంబంధించిన వివరాలను పార్టీ శ్రేణులు నిశితంగా పరిశీలించాలని సూచించారు.

**17.29 లక్షల అనుమానాస్పద ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి:**

ఇప్పటికే వచ్చిన 44 లక్షల నోటీసుల్లో అనుమానాస్పద అంశాలను గుర్తించి, ప్రతి ఓటు స్థాయిలో పరిశీలన జరపడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ఓట్లు తొలగించే పరిస్థితిలో ఉంటే సంబంధిత ఫారాలను సమర్పించి వాటిని తిరిగి జాబితాలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డూప్లికేట్ లేదా బోగస్ ఓట్లుగా భావించిన వాటిపై అవసరమైన అభ్యంతరాలను సమర్పించాలని చెప్పారు. ఇదే సమయంలో చిరునామా మార్పులు, ఇతర సవరణలకు సంబంధించిన దరఖాస్తులను కూడా అవసరాన్ని బట్టి సమర్పించాలని సూచించారు. పార్టీ స్థాయిలో ప్రత్యేకంగా గుర్తించిన సుమారు 17.29 లక్షల అనుమానాస్పద డూప్లికేట్ ఓట్లను బూత్ స్థాయిలో పరిశీలించాలని సజ్జల తెలిపారు.

**డూప్లికేట్ ఓట్లపై ప్రత్యేక శ్రద్ధ అవసరం:**

ఒకే పేరుకు లేదా ఇతర వివరాలకు దగ్గరగా ఉన్న ఓటర్లు వాస్తవంగా ఒకరేనా, వేర్వేరు వ్యక్తులా అనే అంశాన్ని బీఎల్‌ఏలు స్థానికంగా నిర్ధారించాలని సూచించారు. తమకు చెందిన ఓటు అయితే దాన్ని కొనసాగించేలా, తమకు సంబంధం లేని లేదా డూప్లికేట్‌గా గుర్తించిన ఓటుపై అవసరమైన అభ్యంతరం దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఎల్‌ఏల ద్వారా వచ్చిన సమాచారాన్ని నియోజకవర్గ కోఆర్డినేటర్లు సమీకరించి సంబంధిత ఈఆర్‌ఓలకు సమర్పించాలని, సమర్పించిన ప్రతిసారీ రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో అభ్యంతరాలపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ లేదా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ రసీదులు, ఇతర పత్రాలు ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసేలా బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

- మిగతా 2లో పేజిలో

# అంతరిక్ష రంగంలో భారత్‌ను ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దాలి



### -20 స్పేస్ స్టార్టప్‌లతో మోదీ భేటీ
### -భారత్ స్పేస్ పవర్‌గా ఎదగాలి
### -స్టార్టప్‌లకు ప్రధాని దిశానిర్దేశం

న్యూ ఢిల్లీ, **ఐఎన్‌బిటైమ్స్** భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల పాత్ర మరింత పెరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అంతరిక్ష సాంకేతికతను కేవలం రాకెట్లు, ఉపగ్రహాలకే పరిమితం చేయకుండా వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, పాడి పరిశ్రమ, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రజల రోజువారీ జీవితాలకు సంబంధించిన రంగాల్లో వినియోగించే మార్గాలను అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తలకు సూచించారు. శుక్రవారం సేవా తీర్థ్‌లో దేశంలోని 20 అంతరిక్ష స్టార్టప్‌ల సీఈవోలు, వ్యవస్థాపకులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత ప్రైవేటు అంతరిక్ష వ్యవస్థ దేశానికే కాకుండా ప్రపంచానికి కీలక శక్తిగా మారే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. భారత అంతరిక్ష రంగంలోని యువ శక్తిని కలుసుకోవడం ఆనందంగా ఉంది. కొత్త, సవాళ్లతో కూడిన రంగంలోకి అడుగుపెట్టి యువ పారిశ్రామికవేత్తలు ధైర్యం చూపించారు. సంస్కరణలపై నమ్మకంతో ముందుకు సాగడం వల్లే గత కొన్నేళ్లలో భారత అంతరిక్ష రంగం ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు.

**రైతులకు ఉపయోగపడేలా స్పేస్ టెక్నాలజీ:**

అంతరిక్ష సాంకేతికతను వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు. వ్యవసాయ రంగంలో పనిచేసే అంతరిక్ష సంస్థలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విభాగాలతో కలిసి పనిచేస్తే రైతులకు మెరుగైన సమాచారం అందించవచ్చని చెప్పారు. ఉపగ్రహ ఆధారిత సమాచారం ద్వారా పంటల పరిస్థితి, వాతావరణ మార్పులు, భూ వినియోగం వంటి అంశాలపై రైతులకు సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా దిగుబడులు పెంచేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

మిగతా 2లో

## ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు , ప్రయాణికులను ఆకట్టుకునేందుకు సంస్థ ఈ ప్రత్యేక పథకాన్ని డిజైన్ చేసింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రయాణికులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ఉపయోగించి ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవలసి ఉంటుంది. వెళ్లేందుకు, తిరిగి రావడానికి ఒకేసారి టికెట్లను రిజర్వ్ చేసినప్పుడు మాత్రమే వర్తించే ఈ ఆఫర్ ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చులపై మంచి ఆదా చేసుకోవచ్చు. ప్రయాణ తేదీలను ముందుగానే ఎ÷–లాన్ చేసుకునే వారికి సీట్ల లభ్యత సమస్య లేకుండా, తక్కువ ధరలోనే టికెట్ దొరికే సౌకర్యం కలగడమే కాకుండా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునే వీలు కలుగుతుంది. టికెట్ల బుకింగ్‌కు సంబంధించిన సందేహాల నివారణకు లేదా సమాచారం కోసం సంస్థ హెల్ప్‌లైన్ నంబర్లు 040–69440000, 040–23450033 లను కూడా అందుబాటులో ఉంచింది. ప్రైవేట్ వాహన ప్రయాణాల కన్నా భద్రత, సౌకర్యం అధికంగా ఉండే ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. రాబోయే పండుగలు, సెలవుల సీజన్‌లో ప్రయాణించే వారు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా ఈ ముందస్తు బుకింగ్ 10 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ తీసుకుంటున్న ఈ చర్యకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

## అంతరిక్ష రంగంలో భారత్‌ను ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దాలి

అంతరిక్ష వ్యర్థాల నిర్వహణపై పనిచేస్తున్న సంస్థలు పర్యావరణ సంస్థలతో కలిసి తమ పరిష్కారాలను విస్తరిం చాలని మోదీ సూచించారు. అంతరిక్షంలో పెరుగుతున్న వ్యర్థాలను తగ్గించడం భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు కీలకమని తెలిపారు. అలాగే వాతావరణ అంచనాలు, వాతావరణ మార్పుల అధ్యయనం వంటి రంగాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత అంతరిక్ష పరిజ్ఞానం ఉపయోగపడుతుందని చెప్పారు.

విద్యార్థుల్లో అంతరిక్షంపై ఆసక్తి పెంచాలి

అంతరిక్ష స్టార్టప్‌లు అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో అనుసంధానం కావాలని ప్రధాని కోరారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అంతరిక్ష రంగంపై ఆసక్తి పెంచి, భవిష్యత్ తరాన్ని ఈ రంగంలోకి ప్రోత్సహించాలని సూచించారు. భారత ప్రభుత్వం అంతరిక్ష స్టార్టప్‌లకు అండగా కొనసాగుతుందని మోదీ హామీ ఇచ్చారు. ప్రపంచానికి బలమైన, వినూత్నమైన, వాణిజ్యపరంగా విజయవంతమైన అంతరిక్ష నమూనాను భారత్ అందించగలదని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సంస్థల్లో స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, పిక్సెల్, ధ్రువ స్పేస్, గెలాక్సీ, పియర్సైట్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, డిగంతర, సాట్‌ష్యూర్, సుహోరా టెక్నాలజీస్, మనస్తు స్పేస్, ఆస్ట్రోబేస్, టేక్‌మీ2స్పేస్, వ్యోమిక్, కాస్మోసర్వ్ స్పేస్, ఆర్బిట్‌ఎఐడీ ఏరోస్పేస్, స్పైసర్వ్ (హైస్పేస్), సెరెండిపిటీ స్పేస్, వాసర్ ల్యాబ్స్, మిస్టీఈఓ ఉన్నాయి.

## సర్ లో ఈ నాలుగైదు రోజులే కీలకం

బయట ఉన్న ఓటర్లతో సమన్వయం అవసరం:

క్లస్టర్ ఇన్‌చార్జీలు, కంట్రోల్ రూమ్‌లు, టాస్క్‌ఫోర్స్, పార్లమెంట్ మరియు అసెంబ్లీ పరిశీలకుల సహకారంతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు సంబంధించిన అనుమానాస్పద డూప్లికేట్ ఓట్లపైనా వచ్చిన జాబితాలను పరిశీలించి, అవసరమైన అభ్యంతరాలను సమిష్టిగా సమర్పించాలని చెప్పారు. ఆగస్టు 27, 28 తేదీల నాటికి ప్రధాన ప్రక్రియను పూర్తి చేసి, నెలాఖరు చివరి రెండు రోజుల్లో తుది పరిశీలనకు అవకాశం ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఆగస్టు 30 తర్వాత అవకాశాలు పరిమితమవుతాయని, అందువల్ల ప్రస్తుతం ఉన్న సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రత్యేక క్యాంపెయిన్ రోజుల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని, ఆ అవకాశాన్ని బీఎల్‌ఏలు వినియోగించుకుని ఓటర్ల జాబితా, దరఖాస్తులు, నోటీసులు, సవరణల వివరాలను పరిశీలించాలని సూచించారు. బయట ఉన్న ఓటర్లకు సంబంధించిన అంశాల్లో వారికి అందుబాటులో ఉన్న విధానాలపై అధికారులతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైన సమాచారాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు

## ఫలించిన రాహుల్ పోరాటం

న్యూఢిల్లీ,ఆగస్ట్21: కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ విపక్షనేత రాహుల్ గాంధీ పోరాటం ఫలించింది. రాహల్ పోరాటానికి కేంద్రం మెడలు వంచింది. రాహుల్ ధర్నాకి తలొగ్గిన ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ దగ్గర సీజేపీ చలో పార్లమెంట్ నిరసనల్లో పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జులై 20న విద్యార్థులు చలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారు. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పె÷–లలెట్ గన్స్ ప్రయోగించారు. సాహిల్ లోచబ్ అనే నిరసనకారుడు పె÷–లలెట్ గన్ కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో సాహిల్ లోచబ్ శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆశ్రయించాడు. రాహుల్ గాంధీ స్వయంగా సాహిల్, అతని కుటుంబ సభ్యులను తీసుకుని స్టేషన్?కు వెళ్లి బాధితుడి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరాడు. కానీ పోలీసులు కేసు రిజిస్టర్ చేసేందుకు ఒప్పుకోలేదు. దీంతో రాహుల్ గాంధీ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగాడు. బాధితుడి శరీరంలో 200కు పైగా పె÷–లలెట్ షెల్స్ ఉన్నాయని.. ఒక కంటి చూపు కోల్పోయినప్పటికీ కేసు నమోదు చేయరా అని పోలీసులు, కేంద్ర ప్రభుత్వం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ధర్నాకు సంఘీభావంగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్టేషన్ దగ్గరకు చేరుకున్నారు.

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

### హైకోర్టులో ముగిసిన వాదనలు

### 16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు

హైదరాబాద్,ఆగస్ట్21

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేసున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ంఃఔ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే




కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు

. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్

రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## సర్ లో ఈ నాలుగైదు రోజులే కీలకం

సమాచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. ప్రాంతీయ కో–ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ సమన్వయకర్తలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్లమెంట్ పరిశీలకులు, రాష్ట్ర స్థాయి సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న నేతలు, అసెంబ్లీ పరిశీలకులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యంతరాలు, క్లెయిమ్స్ దాఖలు చేసేందుకు నెలాఖరు వరకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున పార్టీ యంత్రాంగం వేగంగా పనిచేయాలని స్పష్టం చేశారు. గత నాలుగైదు నెలలుగా బూత్ స్థాయిలో బీఎల్‌ఏలు చురుకుగా పనిచేయడం వల్ల అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చర్యలు తీసుకోవడంలో మంచి పురోగతి సాధించామని చెప్పారు. ఓటర్ల సంఖ్య 4.16 కోట్ల నుంచి 3.71 కోట్లకు తగ్గిన నేపథ్యంలో తొలగింపులకు సంబంధించిన వివరాలను పార్టీ శ్రేణులు నిశితంగా పరిశీలించాలని సూచించారు.

17.29 లక్షల అనుమానాస్పద ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి:

ఇప్పటికే వచ్చిన 44 లక్షల నోటీసుల్లో అనుమానాస్పద అంశాలను గుర్తించి, ప్రతి ఓటు స్థాయిలో పరిశీలన జరపడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ఓట్లు తొలగించే పరిస్థితిలో ఉంటే సంబంధిత ఫారాలను సమర్పించి వాటిని తిరిగి జాబితాలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డూప్లికేట్ లేదా బోగస్ ఓట్లుగా భావించిన వాటిపై అవసరమైన అభ్యంతరాలను సమర్పించాలని చెప్పారు.

## రాయలసీమ అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు

తాడేపల్లి, చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయమే జరుగుతుందని, ఆయన పక్కా రాయలసీమ అభివృద్ధి నిరోధకుడని వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి సాకే శైలజనాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రేటర్ రాయలసీమ టాస్క్ ఫోర్స్ కమిటీ, పార్టీ రైతు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల నేతలతో కీలక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీశైలం జలాశయం నిండుకుండలా ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీళ్లు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం రైతుల పొట్ట కొడుతోందని మండిపడ్డారు. పాలకుల మొద్దునిద్రను విడదీసేందుకు, రాయలసీమ రైతుల హక్కులను కాపాడేందుకు ఈ నెల 24న వైఎస్ జగన్ ఆదేశాల మేరకు సీమ ప్రాంత రైతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద ప్రజా పోరాటానికి దిగుతున్నట్లు ఆయన ప్రకటించారు.

ఆయన పరిపాలన సీమకు అన్యాయం చేయడానికే అన్నట్లుగా సాగుతోంది. రాష్ట్రంలో వర్షాలు లేకపోయినా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద వచ్చి శ్రీశైలం రిజర్వాయర్‌లో దాదాపు 185 టీఎంసీల నీరు చేరింది. డ్యామ్ 90 శాతం నిండి పూర్తి స్థాయికి చేరువలో ఉంది. కానీ దానిపై ఆధారపడిన రాయలసీమ రిజర్వాయర్లన్నీ సగానికి పైగా ఎండిపోయి ఉన్నాయి. రైతులకు మేలు చేయాల్సింది పోయి, పంటలు వేసుకోవద్దని బాబు ఉచిత సలహాలు ఇస్తున్నారు. రైతులను వ్యవసాయానికి, భూములకు దూరం చేయడమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది.

పోతిరెడ్డిపాడు ద్వారా పూర్తిస్థాయి నీటిని ఎందుకు విడుదల చేయడం లేదు? శ్రీశైలం నిండితే దిగువన ఉన్న వెలుగోడు, బ్రహ్మం సాగర్, సోమశిల, కండలేరు, గోరకల్లు, ఔకు, గండికోట, పైడిపాలెం, వామికొండ, చిత్రావతి ప్రాజెక్టులు ఎందుకు నిండటం లేదు? 11 టీఎంసీల సామర్థ్యం ఉన్న గోరకల్లులో కేవలం 4 నుంచి 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. రాయలసీమ ప్రాజెక్టులకు నీళు ఇవ్వకుండా ఆపుతున్నది ఎవరు? సీమ ప్రాజెక్టులను ఎండగడతామని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏమైనా మాట ఇచ్చారా? పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం 40,400 క్యూసెక్కులు అయితే.. కేవలం 8 వేల క్యూసెక్కులు మాత్రమే వదులుతున్నారు. 850 అడుగులు దాటిన తర్వాత కనీసం 30 నుంచి 40 వేల క్యూసెక్కుల నీటిని వదిలే అవకాశం ఉన్నా ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు.

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను అడ్డుకున్న ద్రోహి చంద్రబాబు..**

గతంలో వైఎస్. జగన్ రాయలసీమ ప్రాంతానికి ఒక రక్షణ కవచంలా 'రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్' ప్రాజెక్టును తలపెట్టారు. 90 శాతం పనులు పూర్తయిన ఆ ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు.. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కై నిలిపివేశారు. ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే 800 అడుగుల నుంచే రోజుకు 80 వేల క్యూసెక్కుల వరద నీటిని ఒడిసిపట్టి సీమ ప్రాజెక్టులన్నింటినీ క్షణాల్లో నింపేవాళ్లం. అలాంటి మహోన్నత ప్రాజెక్టును గతంలో 'బురద నీళ్లు' అంటూ చంద్రబాబు హేళన చేశారు. అలాగే హంద్రీ–నీవా ప్రవాహ సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కులకు పెంచుతూ వైయస్.జగన్ ఇచ్చిన టెండర్లను రద్దు చేసి, దాన్ని 3,800 క్యూసెక్కులకు కుదించి రాయలసీమ రైతుల నోట్లో మట్టి కొట్టారు.

కేంద్రంలో చక్రం తిప్పుతున్నామంటూ ఆల్మట్టి, అప్పర్ భద్రలపై ఎందుకు మౌనం?

## టాలీవుడ్‌లో విషాదం..

అమరావతి, తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో తనదైన ముద్ర వేసిన దిగ్గజ నటి షావుకారు జానకి (94) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో ఇటీవలే ఆమె చెన్నైలోని కావేరీ ఆసుపత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచినట్లు నటీనటుల సంఘం అధ్యక్షుడు నాజర్ ప్రకటించారు.రాజమహేంద్రవరానికి చెందిన శంకరమంచి జానకి, సినీ రంగంలో 'షావుకారు జానకి'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1950లో ఎల్‌వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన తెలుగు చిత్రం 'షావుకారు'తో ఆమె వెండితెర అరంగేట్రం చేశారు. ఆ సినిమా విజయం తర్వాతే ఆమె పేరుకు ముందు 'షావుకారు' చేరింది.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఆమె సుదీర్ఘ సినీ ప్రయాణం సాగింది. విభిన్న పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు. వెండితెరతో పాటు బుల్లితెరపైనా నటించారు. ఇటీవల కూడా తెలుగు సినిమాల్లో కనిపించారు. ఆమె చివరిసారిగా 2023లో విడుదలైన 'అన్నీ మంచి శకునములే' చిత్రంలో నటించారు.

మొత్తంగా షావుకారు జానకి 450కు పైగా సినిమాల్లో నటించారు. నాలుగు తరాల నటీనటులతో కలిసి పనిచేసిన ఘనత ఆమె సొంతం. ఏంజీఆర్, జయలలిత, ఎన్‌టీఆర్, ఏఎన్‌ఆర్, శివాజీ గణేశన్, రాజ్‌కుమార్ వంటి దగ్గజాలతో స్క్రీన్ చేసుకున్న నటిగా ఆమె రికార్డు సృష్టించారు.

సినీ రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2022లో ఆమెకు పద్మశ్రీ పురస్కారం అందించింది. దశాబ్దాల పాటు సాగిన ఆమె నటనా ప్రస్థానం తెలుగు సినీ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుంది.

సీఎం చంద్రబాబు సంతాపం

అలనాటి ప్రముఖ నటి షావుకారు జానకి (94) ఆకస్మిక మరణం నాకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన షావుకారు జానకి భౌతికంగా మనకు దూరం అయినా ఆమె నటించిన పాత్రల ద్వారా చిరస్థాయిగా మన మనసుల్లో నిలిచిపోతారు. షావుకారు జానకి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను.

## కాళేశ్వరం నీటితో చెరువులు నింపాలి

యాదాద్రి,ఆగస్ట్21 వర్షాభావంతో ఎండిపోతున్న పంటలను ఆదుకునేందుకు ఆలేరు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను కాలేశ్వరం జలాలతో నింపి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాజాపేట మండలం బొందుగులలో ఎండిపోయిన పంట పొలాలు, చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కల్లూరి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పంటలు ఎండిపోతున్నాయన్న సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించగా, నాట్లు వేసిన 25 రోజులకే పంటలు ఎండిపోతున్న దుస్థితి కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు 50 నుంచి 60 ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, మరో 100 ఎకరాల వరకు పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా పాడిపంటలతో కళకళలాడిందని అన్నారు.

# కండ్లకుంటలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు**



ఐ ఎన్ బి టైమ్స్ -- వెల్దుర్తి ప్రతినిధి । ఆగస్టు 21 పల్నాడు జిల్లా, మాచర్ల: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాచర్ల రూరల్ సీఐ వేణు ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

ఈ సోదాల్లో 29 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రెండు గొడ్డళ్లు, ఒక గడ్డపలుగు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వెల్దుర్తి ఎస్సై సత్యనారాయణ, మాచర్ల రూరల్ ఎస్సై వెంకట్రావు, కారంపూడి ఎస్సై వాసుతో పాటు సుమారు 30 మంది పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వేణు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేస్తామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. వాహనదారులు సరైన ధ్రువపత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. డగ్స్, మాదకద్రవ్యాల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఐ సూచించారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారుద

ల.గ్రామంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసుల నిఘా, ముందస్తు భద్రతా చర్యలు కొనసాగుతాయని సీఐ వేణు స్పష్టం చేశారు.

# రాజీవ్ గృహకల్పలో విద్యుత్ కంచెను ట్రాన్స్ఫార్మర్లు... ప్రమాదాలకు నిలయాలు..



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 21 శేరిలింగంపల్లి ప్రతినిధి :

గత కొన్ని సంవత్సరాలుగా ప్రమాదాలకు నిలయాలు. విద్యుత్ లూజ్ కనెక్షన్లు. ట్రాన్స్ఫార్మర్. ఫీజు బోర్డులలో మంటలు చెల్లరేగుతున్న విద్యుత్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రాజీవ్ గృహకల్ప ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమస్యలు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106 డివిజన్లో నెలకొన్న యదార్థ సంఘటనలు కోకొల్లలు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో ఇండ్ల మధ్యనే ఉండడంతో అనేక ప్రమాదాలకు నిలయంగా మారాయని కనీసం సంబంధిత విద్యుత్ అధికారులు పాస్వర్మర్ల చుట్టూ విద్యుత్ కంచ ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో నని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం గడుపుతున్నారు. అపార్ట్మెంట్లలలో 82 బ్లాకులకు గాను ఎక్కువ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని వాటికి విద్యుత్ కంచెలు లేకపోవడంతో ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని కాలనీల ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి కంచెలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు

# 22(ఎ) నిషేధిత జాబితా నుంచి ఆల్విన్ కాలనీ, ఆస్బెస్టాస్ కాలనీలకు విముక్తి అర్హులైన వాసుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం.. కబ్జాదారులకు చెక్..

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 21కలెక్టర్, సబ్ రిజిస్ట్రార్‌లను కలిసిన ఆల్విన్ కాలనీ ఫేజ్-2 ప్రతినిధులు అసోసియేషన్ 'ఎన్‌వోసీ' ( ఎన్ ఓ సి) ఆధారంగానే రిజిస్ట్రేషన్లు చేయాలని విజ్ఞప్తి కబ్జాదారుల రిజిస్ట్రేష న్లను అడ్డుకుంటామని అధికారుల హామీకూకట్‌పల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ మరియు ఆస్బెస్టాస్ కాలనీలను రిజిస్ట్రేషన్ల నిషేధిత 22(ఎ) జాబితా నుంచి మినహాయిస్తున్నట్లు ప్రభుత్వ ఆదేశాలు వెలువడ్డాయని ఆల్విన్ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ అంశంపై కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మరియు సబ్ రిజిస్ట్రార్‌లను స్వయంగా కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులు, గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోల వివరాలను వివరించారు. దీంతో కాలనీల వాస్తవ నివాసితుల ఇళ్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని పేర్కొన్నారు. కబ్జాదారులకు చెక్ -- అసోసియేషన్ ఎన్‌వోసీ తప్పనిసరి:

ఇదే క్రమంలో సంబంధిత సర్వే నంబర్ 336 పరిధిలో అక్రమ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడే వ్యక్తులు దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా నిషేధాన్ని కచ్చితంగా కొనసాగించాలని ప్రతినిధులు సబ్ రిజిస్ట్రార్‌ను కోరారు.

లి కాలనీలో రిజిస్ట్రేషన్ జరిగే ప్రతి సందర్భంలోనూ స్థానిక అసోసియేషన్ జారీ చేసే నిరభ్యంతర ధృవీకరణ పత్రం ( ఎన్ ఓ సి) పరిశీలించిన తర్వాతే ప్రక్రియ పూర్తి చేయాలి. నకిలీ పత్రాలతో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్థలాలను రిజిస్టర్ చేసుకునే యత్నాలను పూర్తిగా నిలువరించాలి. కాలనీ ప్రతినిధుల విజ్ఞప్తిపై సబ్ రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కబ్జాదారులు చేసే ఎలాంటి రిజిస్ట్రేషన్లను అనుమతించబోమని స్పష్టం చేశారు. స్థానికులు తప్పుడు ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కట్టా శ్రీనివాసరావు, కొండారెడ్డి, స్వరాజ్యం మరియు డి. శ్రీనివాస్ సూచించారు.

# రాగం సుజాతకు ఘనంగా నివాళ్లు..




ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్ట్ 21 శేరిలింగంపల్లి ప్రతినిధి:

దివంగత మాజీ సాంఘిక సంక్షేమ శాఖ బోర్డు చైర్పర్సన్ దశదినకర్మ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి సిరిపురం హరికృష్ణ చారి పూల మాలలు వేసిన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పట్ల మంచి సానుభూతి. నిరుపేదలను ఆసరాగా ఎన్నో సంక్షేమ పథకాలను మంజూరు చేసిన ఘనత రాగం సుజాతకు దక్కిందని గుర్తు చేశారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# శ్రీ నల్లపోచమ్మ, భూలక్ష్మి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన...

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 21 శేరిలింగంపల్లి ప్రతినిధి:శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ నల్లపోచమ్మ, భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలు నల్లపోచమ్మ, భూలక్ష్మి అమ్మవార్లు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షగా ఉండాలని అలాగే వారి దివ్య ఆశీస్సులతో అందరికీ అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో సామరస్యం,భక్తిభావాన్ని పెంపొందిస్తాయన్నారు, ఈ నల్ల పోచమ్మ, భూలక్ష్మి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు, ఆలయాభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. 2 లక్షల రూపాయలువిరాళాన్ని అందించడంపై గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, రాబోయే రోజులలో ఎలాంటి

సహాయ సహకారాలు కావాలన్న అందజేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామస్తులు లింగంపల్లి డివిజన్ కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, కిషోర్, రవి యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణ యాదవ్, సోమయ్య యాదవ్,నరేందర్ యాదవ్,బాబు, శ్రీను, విజయ్, మొదలగు వారు పాల్గొన్నారు.ఎ.

# కోఠిలో నిందితుల అరెస్టు...

ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 21 శేరిలింగంపల్లి ప్రతినిధి. ( సైబరాబాద్ క్రైమ్)

ఈనెల 16 తేదీన పోటీలో నేరం చేసిన నిందలను అరెస్టు చేశామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. సి ఆర్ లో ఒక కేసు. భారతీయ న్యాయ సంహిత, 2023 సెక్షన్ 106(1) ప్రకారం నెం. 1238/2026 మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయబడింది. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు వెల్లడించారు.

కేసు నమోదు చేసిన వెంటనే, అక్రమాలకు పాల్పడుతున్న వాహనం డ్రైవర్‌ను పట్టుకుని మద్యం, మత్తుపదార్థాల కోసం ప్రాథమిక పరీక్షలు జరిపామని తెలిపారు . పరీక్షల ఫలితాలు నెగిటివ్‌గా వచ్చాయని. రక్త నమూనాలను సేకరించి శాస్త్రీయ పరీక్షల కోసం ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపించామన్నారు. క్రైమ్ వాహనాన్ని సీజ్ చేసి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తనిఖీకి పంపారు. ఎం వి ఐ. నివేదిక కోసం వేచి ఉంది. దర్యాప్తులో భాగంగా ఉంటుందని .అప్పటికి అందుబాటులో ఉన్న వాస్తవాలు పరిస్థితులకు సంబంధించి, తగిన శిక్షా నిబంధన, అంటే సెక్షన్ 106(1) బి.ఎన్.ఎస్ , గరిష్టంగా ఐదు సంవత్సరాల శిక్ష విధించబడిందని వివరాలలో పేర్కొన్నారు. ఆరోపించిన నేరం ఏడేళ్ల లోపు జైలు శిక్ష విధించామన్నారు. బి ఎన్ ఎస్ ఎస్. యొక్క సెక్షన్ 35 అర్నేష్ కుమార్. స్టేట్ ఆఫ్ బీహార్ సుప్రీం కోర్ట్ నిర్దేశించిన సూత్రాల ప్రకారం అరెస్టు అవసరాన్ని పరిశోధించే పోలీసు అధికారి పరిగణించవలసి ఉంటుందని .అప్పుడు ఆధారాలతో మెటీరియల్ యొక్క ఆబ్జెక్టివ్ మదింపులో, నిందితుడి అరెస్టుకు హామీ ఇచ్చే పరిస్థితులు కనిపించలేదన్నారు. పర్యవసానంగా, నిందితుడికి సెక్షన్ 35బి ఎన్ ఎస్ ఎస్ కింద నోటీసు జారీ చేయబడిందన్నారు, నిందితుడు విచారణకు హాజరుకావాలని సహకరించాలని కోరామన్నారు. దర్యాప్తు అధికారి అనుసరించిన కోర్సు చట్టబద్ధమైన ఆదేశం ఏడేళ్ల వరకు జైలు శిక్షతో కూడిన నేరాలలో అరెస్టుకు సంబంధించి సుప్రీం కోర్ట్ నిర్దేశించిన చట్టానికి అనుగుణంగా ఉంది.ఎలాంటి అదనపు ప్రభావంతో నిందితులను అరెస్టు చేయకుండా పోలీసులు మానుకున్నారని ఆరోపించడం సరికాదన్నారు.

# కీ.శే. రాగం సుజాత యాదవ్ దశదినకర్మ మహా కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**నివాళులర్పించిన ప్రముఖులు...**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 21 శేరిలింగంపల్లి ప్రతినిధి

తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమైన కీ.శే. రాగం సుజాత యాదవ్ 13-08-2026 దశదినకర్మ కార్యక్రమం నల్లగండ్లలోని వారి స్వగృహం - నెం. 224, వర్టెక్స్ కింగ్స్ పార్క్ విల్లాస్, శేరిలింగంపల్లి నందు అత్యంత శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. దశదినకర్మ కార్యక్రమానికి పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. మాజీ ఏంపి,బీసీ వెల్ఫేర్.డెవలప్మెంట్ అడ్వైసర్ వి. హన్మంత్ రావు, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఏంపి గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి బీజెపి కంటస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్, వర్టెక్స్ వర్మ , చందానగర్ సీఐ శ్రీధర్, రాష్ట్ర నలుమూలల నుండి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,

మహిళా నాయకురాళ్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, సామాజిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

అనంతరం కుటుంబ సభ్యులైన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కుమారులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు

**కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత**

**సిఎం సహా నేతలంతా చర్యలకు పట్టు**

హైదరాబాద్,ఆగస్ట్21మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకోవాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనాయకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రితోనూ, మరికొందరు మంత్రులతోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవ ర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం సమాచారం ఇచ్చారు.మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు.

సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్‌డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## సిఎం అమెరికా పర్యటన రద్దు

**లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్**



హైదరాబాద్,ఆగస్ట్20తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది.

23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళు _న్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

**అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ**
**విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ**

న్యూఢిల్లీ,ఆగస్ట్21: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు.

## కారులో మహిళ మృతదేహం లభ్యం

**మృతురాలిని గోదావరిఖనికి చెందిన మానసగా గుర్తింపు**

హన్మకొండ,ఆగస్ట్20
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో కారులో మహిళ మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. బస్టాండ్ సమీపంలో రెండ్రోజులుగా పార్క్ చేసిన కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. కారు డిక్కీని ఓపెన్ చేయగా మహిళ మృతదేహం మూటకట్టి ఉంది. కారు నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు..

మృతురాలు గోదావరిఖనికి చెందిన మానస (33)గా గుర్తించారు. కారును మానస స్నేహితుడు వినోద్ అ÷-దదెకు తెచ్చినట్టు సమాచారం. దీంతో వినోద్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. 'కరీంనగర్‌లో గదిలో ఉన్నప్పుడు మానసకు ఫిట్స్ వచ్చాయి. ఫిట్స్, నోట్లో నుంచి నురగలు వచ్చి ఆమె చనిపోయింది. భయంతో మృతదేహాన్ని ఎల్కతుర్తి వద్ద కారులోనే వదిలి వెళ్లిపోయా' అని వినోద్ పోలీసులకు చెప్పినట్టు తెలుస్తోంది. కేసు నమోదు చేసిన ఎల్కతుర్తి పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. వినోద్ చెప్పిన విషయాలు నిర్ధరించుకునే పనిలో ఉన్నారు.

## నిరుద్యోగ యువత నుంచి భారీగా వసూళ్లు

**పోలీసుల అదుపులో ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకురాలు**

విశాఖపట్నం,ఆగస్ట్20:ఐరోపా దేశాల్లో ఆకర్షణీయ కొలువుల పేరిట విశాఖ, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి భారీగా వసూలు చేసిన ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకురాలిని విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కన్‌స్టలెన్సీని నమ్మి మోసపోయిన బాధితులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో వందల మంది ఉన్నారు. ఇందులో 15 మందిపైగా బాధితులు రూ.70 లక్షల మేర కోల్పోయామంటూ విశాఖ నగరంలోని గురుద్వారా పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విశాఖ పోలీసులు సెర్చ్ వారెంట్‌తో గురువారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడపలోని నిర్వాహకురాలు సౌజన్య ఇంటికి వెళ్లారు. పోలీసులు రావడం గమనించిన ఆమె ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఎంత ప్రయత్నించినా తెరవలేదు. అతికష్టంపై లోపలికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె ఇంట్లో ఉన్న బంగారం, వెండి, కొన్ని ఆస్తుల పత్రాలు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.

కృష్ణాజిల్లా నుంచి ఆమెను విశాఖకు తీసుకు వస్తున్నారు. ఫ్లయింగ్ బోర్డర్స్ పేరుతో సౌజన్య, శ్రీనివాస్ దంపతులు ఓ కన్‌స్టలెన్సీ ఏర్పాటు చేశారు. విదేశీయుల పేరుతో ఫేక్ ఈ-మెయిల్స్ పంపి, కొన్ని నకిలీ ఇంటర్వ్యూలు చేయించి వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టి నిరుద్యోగులకు వల వేశారు. 'తమకు ఉద్యోగాలు వచ్చాయంటూ' సోషల్ మీడియాలో తన గ్యాంగ్‌తోనే కామెంట్లు పెట్టించారు.

అది నిజమని నమ్మిన వందలాది మంది నిరుద్యోగులు ఐరోపా దేశాల్లో ఉద్యోగాలు అనగానే రూ.లక్షల్లో తెచ్చి చెల్లించారు. 750 మందిపైగా నిరుద్యోగుల నుంచి రూ.11.46 కోట్లు వసూలు చేసినట్లు కృష్ణాజిల్లా పరిధిలో పలుస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో సౌజన్య, శ్రీనివాసరావు దంపతులను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా విశాఖలో తెరపైకి వచ్చిన బాధితుల ఫిర్యాదుతో బెయిల్‌పై ఉన్న ఆమెను మరోసారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఈ బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

యాదాద్రిభువనగిరి,ఆగస్ట్21 కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి శంకుస్థాపన

**శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 21:
మండలంపరిధిలోనికేతవీరునిపాడు గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించనున్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య, శ్రీ కోదండ రామస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచేలా దేవస్థానం నిర్మాణం జరగడం సంతోషకరమని తెలిపారు.గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## కొబ్బరి పీచు రీసైక్లింగ్ సమర్ధవంతంగా నిర్వహించాలి

కమిషనర్ వెంకన్న



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 21:
కోకో పీట్ ప్రాసెసింగ్ యూనిట్ ను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ తేజావత్ వెంకన్న సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. యూనిట్లలో ఉత్పత్తి అవుతున్న కొబ్బరి వ్యర్థాలను సమర్ధవంతంగా వినియోగించి రీసైక్లింగ్ చేసేలా అవసరమైన యంత్రాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాలను వనరులుగా మార్చే విధానంలో కోకోపీట్ యూనిట్లను సుస్థిర ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం కాకతీయ కాలనీ, అశోక కాలనీ, బాలసముద్రం వైకుంఠధామం తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. వైకుంఠధామాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. సీఎంహెచ్వో రాజారెడ్డి వింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు సాంకేతాలు.. లయోలా కాలేజీ విద్యార్థినీలు..

**గోపీ చెరువులో చెత్తను తొలగించిన.. అపర ఝాన్సీలు..**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్ట్ 21 శేరిలింగంపల్లి ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి చెరువులోని వ్యర్థ పదార్థాలను లయోలా కాలేజీ విద్యార్థినీలు వ్యర్థ పదార్థాలను తొలగించారు.లయోలా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపీ చెరువులోని వ్యర్థ పదార్థాలను తొలగించి. పరిశుభ్రం చేసి స్థానిక కాలనీవాసులు చెరువులో వ్యర్థపదార్థాలు వేయకూడదని విద్యార్థినీ అమూల్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం తెలంగాణ రక్షణ సేన సీనియర్ నేత మురుగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని అమూల్య మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను చెరువులో వేయడంతో నీరు కలుషితం అవుతుందని. చెత్తను సంచిలో వేసి పడవేయాలని తెలిపారు. అనంతరం తెలంగాణ రక్షణ సేన నేత మురుగని మాట్లాడుతూ స్థానిక కాలనీవాసులు వ్యక్తపదార్థాలను చెరువులో వేయకూడదని లయోలా కాలేజీ విద్యార్థులు చేసిన పనికి నేను చాలా గర్వించానని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. లయోలా కాలేజీ ఇన్చార్జి స్టీఫెన్ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులు తమ వంతు బాధ్యతగా చెరువులోని వ్యక్తపదార్థాలను తొలగించి స్థానిక కాలనీవాసులకు తగిన సూచనలు ఇచ్చారని స్పష్టం చేశారు. 30 మంది లయోల కాలేజీ విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నియోజకవర్గ ప్రజలు విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు.